


CRIMESTORY OF THE WEEK

# శీలరక్షసులు

## శ్రీమతి అతిమాషధి

అతని పేరు సయాద్.

వెల్డింగ్ పని చేసేందుకు గల్ఫ్ వెళ్ళి వాల రోజులయ్యింది. అతనికి తల్లి వుంది. డెబ్బై ఏళ్ళ వృద్ధురాలామె. అతని భార్య పేరు కనీజ్. ఇద్దరు కుమార్తెలు— ముంతాజ్, సుల్తానా వున్నారు. వీరి వయసు 18–16 సంవత్సరాలు. ఇదీ అతని కుటుంబ పరిస్థితి.

సయాద్ ఇండియాలో వున్నప్పుడు అతని కుటుంబం వాలా ఇబ్బందుల్లో వుండేది. సయాద్ గల్ఫ్‌కి వెళ్ళిన తరువాత బాగా డబ్బు సంపాదించాడు. ఒక ఫ్లాట్ కొన్నాడు. కారుకొన్నాడు. పెద్ద కాంట్రాక్టరయ్యాడు.

బాగా డబ్బు సంపాదించిన తరువాత తల్లిని, భార్యా, పిల్లల్ని గల్ఫ్‌కి పిలిపించుకున్నాడు.

భార్యా బిడ్డలతో పవిత్ర స్థలాలు, సముద్రపు టొడ్లు— ఇలా సరదాగా తీసుకెళ్ళేవాడు. ఒకరోజు అలాగే సరదాగా పిక్నిక్‌కి వెళ్ళి అవీ ఇవీ చూసి తిరిగి వస్తున్నారు. దారిలో కారు ట్రబుల్ ఇచ్చి ఆగిపోయింది. కారు స్టార్ట్ చెయ్యడానికి సయాద్ విశ్వప్రయత్నం చేశాడు. అయితే అది స్టార్ట్ కాలేదు. అప్పటికి మధ్యాహ్నం పన్నెండు గంటలయ్యింది. సూర్యుడు నడినెత్తి మీదికి వచ్చాడు. ఎండవేడిమి తీవ్రతరం కాసాగింది. ఆ ప్రదేశంలో గాలి వేస్తున్న శబ్దం తప్ప మరే శబ్దంమూ లేదు. వెంట తెచ్చుకున్న నీళ్ళయిపోయాయి. త్రాగడానికి చుక్క కూడా నీళ్ళు లేవు. అందరికీ నోరు ఎండిపోతోంది.

ఆకాశంలో కొన్ని గద్దలు తిరుగుతూ వున్నాయి.

ఆ సమయంలో అటువైపు ఒక్క వాహనం కూడా రాలేదు.

సయాద్‌కి ఏం చెయ్యాలో బోధపడలేదు.

దూరం నుంచి వేగంగా వస్తున్న ఓ కారు కనిపించింది. సయాద్‌కి ప్రాణం లేచివచ్చినట్టయ్యింది. చెయ్యెత్తి కారు ఆపాడు.

వచ్చిన ఆ కారు ఆగింది.

అందులోంచి ఇద్దరు యువకులు దిగారు.

సయాద్ విషయం చెప్పాడు. వాళ్ళు కాసేపు కారు రిపేర్ చేశారు. అయినా స్టార్ట్ కాలేదు.

'అంకుల్! దీన్ని మనం రిపేర్ చెయ్యలేము. ఖచ్చితంగా మెకానిక్ కావలసిందే! అందువల్ల మీరోపని చెయ్యండి. ఇలా ఎండలో ఎంతసేపు మాడుతారు? మేము సిటీలోకి వెలుతున్నాం. మీ కుటుంబాన్ని సిటీ వరకు మా కారులో తీసుకెళతాం. మీరు నెమ్మదిగా కారు రిపేర్ చేయించుకుని రండి!' అంటూ సలహా ఇచ్చారు.

సయాద్‌కి ఈ సలహా నచ్చింది. 'తనతో పాటు డెబ్బయ్యేళ్ళ తల్లి, భార్య బిడ్డలు ఎందుకు ఎండలో మాడాలి! వాళ్ళని ఇంటికి పంపేస్తే తాను నెమ్మదిగా కారు రిపేర్ చేయించుకుని వెళ్ళొచ్చు' అనుకున్నాడు. అంతకన్నా మరో మార్గం కనిపించలేదతడికి.

ఆ ఇద్దరు యువకులతోపాటు తల్లిని, భార్యను, కుమార్తెలిద్దర్నీ కారెక్కించి పంపాడు.

సయాద్ నడుచుకుంటూ వెళ్ళి ఓ మెకానిక్‌ని తీసుకువచ్చి కారు రిపేర్ చేయించుకుని ఇంటికి వెళ్ళేసరికి రాత్రి తొమ్మిది గంటలయ్యింది. ఇంట్లో ఎవ్వరూ లేరు.

ఏమైపోయారు!

అర్థంకాలేదు సయాద్‌కి.

సయాద్ ఓ మిత్రుడిని తీసుకుని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి అక్కడున్న ఇన్‌స్పెక్టర్ ఖాన్‌కి అంతా వివరంగా చెప్పాడు.

తన భార్య బిడ్డల్ని ఎక్కించుకుని తీసుకువెళ్ళిన కారు 'నీలి రంగు కంటెస్సా' అని చెప్పాడు సయాద్. అయితే నెంబర్ చూడలేదని, ఆ నెంబర్ మాత్రం 4తో మొదలయ్యిందనీ చెప్పాడు. ఆ కుర్రాళ్ళ వయసు 20–21 వుంటుందని చెప్పాడు. వాళ్ళలో ఒకడికి రింగుల జుట్టు వుందని చెప్పాడు. రెండవ వ్యక్తి నల్లగా వున్నాడనీ, మొదటి వ్యక్తి ఎర్రగా వున్నాడనీ చెప్పాడు. వారు ధరించిన దుస్తులను వర్ణించి చెప్పాడు సయాద్. ఆ ఇద్దర్నీ గల్ఫ్‌లో నివసిస్తున్నవాళ్ళేనని ఇన్‌స్పెక్టర్ గ్రహించాడు సయాద్ మాటల్ని బట్టి.

రాత్రి టి.వి.లో అనౌన్స్ చేయించాడు.

మర్నాడు మధ్యాహ్నం ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్‌కి వచ్చాడు. ఇన్‌స్పెక్టర్ ఖాన్‌ని కలుసుకున్నాడు. తాను వస్తూవుండగా దారిలో ఎడారిలో ముగ్గురు స్త్రీలు, ఒక వృద్ధురాలి శవం చుట్టూ కూర్చుని ఏడుస్తూ వున్న దృశ్యాన్ని చూశానని చెప్పాడు.

ఇన్‌స్పెక్టర్ ఖాన్ వెంటనే హెలీకాప్టర్ తెప్పించాడు. వచ్చిన వ్యక్తిని వెంటబెట్టుకుని హెలీకాప్టర్‌లో ఆకాశమార్గాన వెతుక్కుంటూ వెళ్ళాడు. ఎడారి అంతా తిరిగి ముగ్గురు స్త్రీలను, వృద్ధురాలి శవాన్నీ లొకేట్ చేశాడు. హెలీకాప్టర్ నేలమీదకి దించి, వాళ్ళని హెలీకాప్టర్ ఎక్కించాడు. వృద్ధురాలి శవాన్ని కూడా హెలీకాప్టర్‌లోకి తరలించాడు.

వాళ్ళందర్నీ తీసుకువచ్చిన తరువాత ఏం జరిగిందని ప్రశ్నించాడు.

సయాద్ చిన్న కుమార్తె పదహారేళ్ళ సుల్తానా విలపిస్తూ ఇలా చెప్పింది.

ఆ ఇద్దరు దుర్మార్గులు మమ్మల్ని ఇంటిదగ్గర దింపుతామని కారెక్కించుకున్నారు. కొంత దూరం వచ్చిన తరువాత కారును ఎడారిలోకి

మయూరి వీక్లీ

తిస్తారు. ఎందుకని అడిగితే ఇటువైపు నుంచి సిటీకి చాలా దగ్గర రూట్ వుందని చెప్పారు. నిర్మానుష్యమైన ఆ ఎడారిలోకి తీసుకువెళ్ళి అక్కడ కారు ఆపారు. నేను, నా అక్క, మా నాయనమ్మ విలపిస్తూ వుండగా మా అమ్మను మానభంగం చేశారు. తరువాత మా అక్కను మానభంగం చేశారు. ఆ తరువాత నన్ను కొట్టి నా దుస్తులన్నీ బలవంతంగా లాగి నన్ను కూడా మానభంగం చేశారు. ఈ దారుణాన్ని చూడలేక ఏడ్చి ఏడ్చి మా నాయనమ్మ గుండె ఆగిపోయింది. ఆ దుర్మార్గులు మానభంగం చేసిన తరువాత మమ్మల్ని వదిలేసి కారులో వెళ్ళిపోయారు' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది సుల్తానా.

సుల్తానా వారి కారు నెంబర్ గుర్తుపెట్టుకుంది. కారు నెంబర్ ఇన్స్పెక్టర్ ఖాన్‌కి చెప్పింది.

జరిగిన దారుణాన్ని విన్న ఇన్స్పెక్టర్ ఖాన్ ఉగ్రుడయ్యాడు. ఆ సిటీలో వున్న ఐదు వందల కంటెస్సా కార్లను అంతకుముందే చెక్ చేశాడు. వాటిలో 50 బ్లూ కలర్‌వి వున్నాయి. సుల్తానా చెప్పిన నెంబర్‌ని బట్టి ఆ దుర్మార్గుల కారు పట్టుకున్నాడు ఖాన్. తల్లి బిడ్డలను చికిత్సకై ఆస్పత్రికి పంపాడు ఖాన్.

కారు దొరికిందిగాని ఆ దుర్మార్గులు తప్పించుకుపోయారు. ఇన్స్పెక్టర్ ఖాన్ నిద్రాహారాలు మానేసి పరిశోధనలో మునిగిపోయాడు.

దుర్మార్గులిద్దరూ సముద్ర మార్గాన పారిపోయే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రహించి అతి లాఘవంగా వారిని పట్టి బంధించాడు.

ఇన్స్పెక్టర్ ఖాన్ వీరిద్దరినీ కోర్టులో హాజరు పరచాడు. నేరస్థులు తమ నేరాన్ని అంగీకరించారు. కోర్టు వీరికి మరణశిక్ష విధించింది.

ఈ శిక్షను అక్కడ ఎలా అమలు చేస్తారంటే—

నేరస్థులను శుక్రవారంనాడు ప్రజలంతా చూస్తూవుండగా భూమిలో గొంతువరకు పాతి పెడతారు. శుక్రవారం దైవ ప్రార్థనలు జరిపిన తరువాత జనాన్ని పెద్ద పెద్ద రాళ్ళు తీసుకోమంటారు.

వారిద్దరూ చేసిన నేరాన్ని ప్రజలకు వివరించి, ఆ రాళ్ళతో నేరస్థుల తలలు బ్రద్దలయ్యేవరకు కొట్టి చంపమంటారు. ప్రజలంతా వారిద్దరూ మరణించేవరకు అలా కొడుతూనే వుంటారు రాళ్ళతో.

ఇది ఇటీవల జరిగిన దారుణమైన సంఘటన.

ఈ కథను మీకు నేను అందిస్తున్న సమయానికి ఆ దుర్మార్గులు ప్రజల చేతిలో మరణించి వుంటారు. ●

